# Official Spokesperson's response to a media query regarding the Joint Statement on Preventing Nuclear War and Avoiding Arms Races

January 07, 2022

# అణు యుద్ధాన్ని నివారించడం అలాగే ఆయుధ పోటీలకు అడ్డుకట్ట వేయడంపై ఉమ్మడి ప్రకటనకు సంబంధించి మీడియా ప్రశ్నకు అధికార ప్రతినిధి స్పందన

జనవరి 07, 2022

**అణు యుద్ధాన్ని నివారించడం అలాగే ఆయుధ పోటీలకు అడ్డుకట్ట వేయడంపై ఉమ్మడి ప్రకటనకు సంబంధించి మీడియా ప్రశ్నకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“అణు ముప్పులను పరిష్కరించుకోవడం, అలాగే అందరికీ ఎలాంటి రాజీ లేని భద్రతతో అణ్వాయుధాలు లేని ప్రపంచమే అంతిమ లక్ష్యంగా, నిరాయుధీకరణ విషయంలో పురోగతి కోసం మరింత సానుకూలమైన భద్రతా వాతావరణాన్ని సృష్టించే దిశగా కృషి చేయాలన్న ఆకాంక్షను నొక్కిచెబుతూ, ఈ వారంలో విడుదలైన ఉమ్మడి ప్రకటనను మేము స్వాగతిస్తున్నాం.

ఒక బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా, అణ్వాయుధ రహిత దేశాలపై అణ్వాయుధాలను ఉపయోగించకూడదని అలాగే అణ్వాయుధాలను ముందుగా ఉపయోగించకుండా ఉండాలనే సిద్ధాంతాన్ని భారత్ కలిగి ఉంది. సార్వత్రిక, వివక్షకు తావులేని అలాగే ధృవీకరించదగిన అణు నిరాయుధీకరణ లక్ష్యానికి భారత్ కట్టుబడి ఉంది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ)లో ‘అణు ప్రమాదాన్ని తగ్గించడం’ అనే అంశంపై భారత్ యొక్క వార్షిక తీర్మానంలో, అణ్వాయుధాలతో బెదిరించకుండా అలాగే లక్ష్యంగా చేసుకోకుండా ఉండటంతో సహా, అనుకోకుండా లేదా ప్రమాదవశాత్తూ అణ్వాయుధాలను ఉపయోగించే రిస్కును తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. ‘అణ్వాయుధాల వినియోగానికి సంబంధించిన నిషేధంపై ఒడంబడిక’పై మా వార్షిక తీర్మానంలో, ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాలను

ఉపయోగించకుండా లేదా ఉపయోగిస్తామని బెదిరించకుండా నిషేధం విధించడానికి ఒక అంతర్జాతీయ ఒప్పందానికి సంబంధించి నిరాయుధీకరణపై సదస్సులో సంప్రదింపులను ప్రారంభించాల్సిందిగా కోరాము. రెండు తీర్మానాలు కూడా యూఎన్‌జీఏలో గణనీయమైన మద్దతుతో ఆమోదించబడ్డాయి.

ప్రపంచ అణు నిరాయుధీకరణ అలాగే ఆయుధాల వ్యాప్తి నిరోధం (నాన్-ప్రొలిఫరేషన్) అజెండాకు మరింతగా తోడ్పాటును అందించడాన్ని భారత్ కొనసాగిస్తుంది.”

**న్యూఢిల్లీ**
**జనవరి 07, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.